సూర్య www.suryaa.com 17వ వసంతంలోకి

నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

మంగళవారం 28, మే 2024 పేజీలు - 8

# శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల పోలింగ్ ప్రశాంతం

### వరంగల్- ఖమ్మం- నల్గొండ శాసనమండలి పట్టబద్రుల ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి హరిచందన దాసరి





**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

సోమవారం శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల పోలింగ్ జరిగిన ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఉదయం 8.00 గం.లకు పోలింగ్ ప్రారంభమై సాయంత్రం 4 గంటలకు ముగిసింది. కొన్ని జిల్లాలో సాయంత్రం 4 గంటల వరకే క్యూలైన్లలో ఉన్న ఓటర్లకు టోకెన్ల ద్వారా వారి ఓటు హక్కును వినియోగించుకునే అవకాశాన్ని ఆయా జిల్లాల ఎన్నికల అధికారులు కల్పించడం జరిగింది. ప్రారంభంలో పోలింగ్ కొంత మందకోడిగా ప్రారంభమైనప్పటికీ అనంతరం ఓటర్లు పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికలలో భాగంగా ఈ విడత యువత, ప్రత్యేకించి పట్టభద్రులైన మహిళలు అధిక సంఖ్యలో హాజరై వారి ఓటు హక్కును వినియోగించుకోవడం విశేషం. కొన్నిచోట్ల దివ్యాంగులు వారి ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది. ప్రత్యేకించి పట్టణ ప్రాంతాలలో ఓటర్లు సాధారణ ఎన్నికలను మించి క్యూలైన్లో నిలబడి వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. యాదాద్రి భువనగిరి 67.45 శాతం, సూర్యాపేట 70.62 శాతం, నల్గొండ జిల్లాలో66.75 శాతం పోలింగ్ శాతం నమోదయింది. వరంగల్- ఖమ్మం- నల్గొండ శాసనమండలి పట్టబద్రుల ఉప ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించడంలో సహకరించిన ఎన్నికల అధికారులు, పోలీస్, రెవెన్యూ అధికారులు, ఇతర సిబ్బంది ముఖ్యంగా పట్టభద్రులైన ఓటర్లు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు కృతజ్ఞతలు.

# కొండమల్లేపల్లిలో ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని సోమవారం నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ పరిశీలించారు అనంతరం బ్యాలెట్ బాక్సులు సామాగ్రిని పరిశీలించి పోలింగ్ సరళిని పోలింగ్ విధానాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు పోలింగ్ శాతం పెంచాలని అధికారులకు సూచించారు ఓటర్లకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కొండమల్లేపల్లి మండల వ్యాప్తంగా మొత్తం 1156 ఓట్లగాను మహిళలు 289, పురుషులు 545 తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని అధికారులు తెలిపారు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా కొండమల్లేపల్లి సిఐ ధనుంజయ, ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి ల ఆధ్వర్యంలో ఎలాంటి ఆవాంఛనీ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు వారితోపాటు ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు, తహసీల్దార్ అనురాధ, సెక్టోరియల్ అధికారి విజయ్ కుమార్, ఆర్ఐ శ్యాంసుందర్ రెడ్డి, ఈవో వీరబాబు, బిల్ కలెక్టర్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యజ్ఞ నారాయణ, అందుగుల ప్రవీణ్, లక్ష్మణ్, అంగన్వాడీ సిబ్బంది, ఆయాలు తదితరులున్నారు.

# కోదాడ పశువుల సంతలో సిబ్బంది ఇష్టారాజ్యం

### రశీదు లేకుండానే వసూళ్లు

### చెప్పినంత ఇవ్వకపోతే బెదిరింపులు







కోదాడ, మేజర్ న్యూస్ : కోదాడ పశువుల సంతలో సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంతలో పనిచేసే సిబ్బంది ప్రభుత్వ రూల్స్ ప్రకారం కాకుండా తమ సొంత రూల్స్ ఏర్పాటుచేసినట్లు తెలుస్తుంది. రూల్స్‌కు విరుద్ధంగా రెండు పోతులపై రూ.350, మూడు పోతులపై రూ.500 వసూలు చేస్తున్నట్లు పలువురు తెలుపుతున్నారు. అడిగినంత పైకం ఇవ్వకపోతే పోతు తీసుకున్న వ్యక్తిని బెదిరించి, వాచ్‌మెన్ ద్వారా పోతును అక్కడ కట్టేయించేలా ఆదేశాలు జారీచేసి బెదిరింపులకు పాల్పడుతున్నారని పలువురు రైతులు, వ్యాపారులు ఆరోపిస్తున్నారు. ఎలాంటి రశీదులు ఇవ్వకుండానే వసూళ్లకు పాల్పడడం పట్ల పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రికార్డులు, రశీదులు లేకుండా ఎంత చెప్తే అంత పైకం ఇవ్వాల్సిందేనని వాపోతున్నారు. ప్రతి ఆదివారం జరిగే సంతలో రశీదు లేకుండా వసూళ్ల పైకం ఎవరికి చెందుతుందో తెలుసుకోవాల్సిన అవసరం ఉన్నది. చైర్మన్, పాలకవర్గం లేకపోవడంతో పాటు ఉన్నతాధికారులు పర్యవేక్షణ లోపించడంతో సంత ఆవరణలో రాత్రి వేళల్లో మందుబాబులు మద్యం సేవించడం వంటి అసాంఘిక కార్యక్రమాలు చోటుచేసుకుంటున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి కోదాడ పశువుల సంతను చక్కబెట్టాల్సిన అవసరమున్నది.

### అమెరికాలో

# యాదాద్రి విద్యార్థిని సౌమ్య మృతి

### - రోడ్డు దాటుతుండగా ఢీకొట్టిన కారు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : అమెరికాలోని ఫ్లోరిడాలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ పరిధిలోని యాదగిరిపల్లి ప్రాంతానికి చెందిన విద్యార్థిని గుడ్ల సౌమ్య (22) అక్కడికక్కడే మృతి చెందింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గుట్ట పట్టణానికి చెందిన గుడ్ల కోటేశ్వర్ రావు - బాలమణి దంపతులు స్థానికంగా కిరాణా దుకాణం నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి ఒక కుమార్తె సౌమ్య, ఒక కుమారుడు సాయి ఉన్నారు. డిగ్రీ పూర్తి చేసిన సౌమ్య ఉన్నత విద్యను అభ్యసించేందుకు గత రెండు సంవత్సరాల క్రితం అమెరికా దేశానికి వెళ్లింది. ఫ్లోరిడా అట్లాంటిక్ యూనివర్సిటీలో ఎమ్మెస్సీ పూర్తి చేసింది. ప్రస్తుతం ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్న ఆమె ఆదివారం రాత్రి కూరగాయలు కొనుగోలు చేసి తాను నివసించే ఇంటికి తిరుగు ప్రయాణం అయింది. ఈ క్రమంలో నడుచుకుంటూ రోడ్డు దాటుతున్న సౌమ్యను.. వెనుక నుండి అతివేగంగా ఓ కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయప డిన సౌమ్య అక్కడికక్కడే మృతి చెందింది. ఈ విషాద వార్తను తెలుసుకున్న తల్లిదం డ్రులు కోటేశ్వర్ రావు - బాలమణి, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. మృతదేహం త్వరగా తీసుకువచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం సహకారం అందించాలని కోటేశ్వర్ రావు విజ్ఞప్తి చేశారు.

# జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి వేడుకలు

8లో

## పాఠశాల పునఃప్రారంభం నాటికి దుస్తులు అందించాలి



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : పాఠశాల పునఃప్రారంభం నాటికి ఏకరూప దుస్తులు అందించాలని ఏపీఎం అజయ్ కుమార్, మండల విద్యాధికారి రవి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తులను మహిళ సంఘాల ద్వారా మండల కేంద్రంలో కుట్టిస్తుండగా కుట్టుమిషన్ కేంద్రాలను సోమవారం వారు పరిశీలించి మాట్లాడారు. విద్యాసంవత్సరం ప్రారంభానికి ముందే పూర్తిచేయాలని, దుస్తులు కుట్టడంలో నాణ్యత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళ సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కనుల విందుగా పెరుమాళ్ళ అలంకరణ



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : కనుల విందుగా పెరుమాలకు చందన అలంకరణ ప్రముఖ ప్రవచనకర్త నల్లాని చక్రవర్తుల రామకృష్ణ స్వామి ఆధ్వర్యంలో జరుగుతున్న భాగవత సప్తాహంలో నాలుగవ రోజు పెరుమాళ్ళ చందన అలంకరణ జరిగింది ఈ కార్యక్రమంలో 150 మంది గోష్టి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అక్కినేపల్లిలక్ష్మణ రావు శ్రీదేవి,రాఘవాచార్యులు, గోపాల కృష్ణమాచార్యులు, రామ రంగాచార్యులు, సీతారామానుజచార్యుడు, వేదాంతం రామకృష్ణమాచార్యులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలను విక్రయించాలి

### - వెంకటేశ్వర్లు

మోత్కూర్, మేజర్‌న్యూస్ః రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలని ఆలేరు వ్యవసాయ సహయ సంచాలకులు బి.వెంకటేశ్వర్లు దుఖాణదారులకు సూచించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అద్వర్యంలో స్దానిక కార్యలయంలో మోత్కూర్, ఆ్మకూర్, అడ్డగూడూరు, గుండాల మండలాల విత్తన ఎరువుల దుఖాన యాజమాన్యంతో సమావేశం నిర్వహించారు.విత్తన డిలర్లు అందరు తప్పనిసరిగా విత్తనపు అమ్మకపు రిజిష్టర్ నిర్వహించాలని,నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు అమ్మాలని,ఎంఆర్‌పి ధరల కంటే ఎక్కువ అమ్మరాదని అన్నారు.విత్తన స్టాక్ రిజిస్టర్లు, రికార్డులను పొందుపరచాలని,విత్తన కొనుగోలుకు సంబందించిన ఇన్వాయిసులను అనుకరించాలని సూచించారు.ఈ సమావేశంలో ఏవోలు స్వప్న, ఆరుణ కుమారి,విత్తన డిలర్లు పాల్గొన్నారు.



## కోడెదెల కుటుంబానికి 10లక్షలు చెల్లించాలి

### నాగార్జున



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : కొడదల సైదులు కుటుంబానికి 10 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని పాలడుగు నాగార్జున సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డిమాండ్ డిమాండ్. పానగల్లు ఉదయ సముద్రం చెరువులో చేపలు పట్టుటకు వెళ్లిన నల్లగొండ మండలం చందనపల్లి గ్రామానికి చెందిన సైదులు తీవ్రమైన గాలితో చెరువులో మునిగి మృతి చెందడం జరిగింది. మృతి చెందిన సైదులు కుటుంబానికి 10 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉదయం నుండి పానగల్లు చెరువులో గల్లంతైన సైదులు మృతదేహం ఫైర్ సేఫ్టీ, రెస్కి టీం తీవ్రంగా గాలించి మృతదేహాన్ని వెలికి తీశారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి మనోధైర్యం కలిగించడం జరిగింది. పోస్ట్ మార్టం చేసిన అనంతరం నల్లగొండ ప్రభుత్వ దావకాన వద్ద కొడదల సైదులకు అఖిలపక్ష నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు. తరచుగా పానగల చెరువులో ప్రమాదాలు గురై ఇప్పటివరకు చందనపల్లి గ్రామానికి చెందిన ఆరుగురు మృతి చెందారని తెలియజేశారు. తీవ్రమైన గాలి వాన బీభత్సాన్ని సృష్టించిందని అందులో సైదులు మరణం ఒకటని తెలిపారు. చందనపల్లి గ్రామంలో ఇండ్లు కూలిపోయాయని కరెంటు స్తంభాలు విరిగిపోయాయని చెట్లు అల్లతోటలు విరిగిపోయాయి అని అపార నష్టం జరిగిందని తెలిపారు ప్రభుత్వం వ్యవసాయ అధికారులు నష్టాన్ని అంచనా వేసి ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం అన్ని విధాలా సైదులు కుటుంబాన్ని ఆదుకోవాలని 10 లక్షల పరిహారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ప్రభావతి కాంగ్రెస్ నాయకులు పెద్ది గోవర్ధన్ టిఆర్ఎస్ నాయకులు పెద్ది వెంకటయ్య మరియు రూపని లింగయ్య, ఉప్పుల జానీ, ఆలకుంట్ల వెంకన్న, కొడదల మనీ, రూపని ఎల్లయ్య, ఓర్సు నాగయ్య, భూపతి యాదయ్య తదితరులు శ్రద్ధాంజలి ఘటించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## "దీన్ దయాళ్ జీ ఫౌండేషన్" ద్వార అర్ధిక సహాయం

### - యాట వెంకటేష్

భువనగిరి, మేజర్‌న్యూస్ ః భువనగిరి పట్టణంలోని 7వ వార్డులో మరిపెల్లి నరేష్ ప్రమాదవశాస్తు యరణించడంతో వారి కుటుంబానికి యాట వెంకటేష్ ఆద్వర్యంలో పరామార్శించి దీన్ దయాళ్ జీ ఫౌండేషన్ సహకారంతో రూ॥7వేల ఆర్థిక సహయంను అందించారు. ఈ కార్యక్రమములో 9వ వార్డు కౌన్సిలర్ నల్లమాస వెంకటేశ్వర్లు, దీన్ దయాళ్ జీ ఫౌండేషన్ అధ్యక్షులు ఉడుత భాస్కర్,ప్రదాన కార్యదర్శి గాయపాక పృధ్వీరాజ్, తుమ్మల నగేష్,నరాల మహేష్,86వ బూత్ అధ్యక్షులు గంగారం తేజ తదితరులు పాల్గోన్నారు.



## పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన కాంగ్రేస్ అభ్యర్ధి తీన్మార్ మల్లన్న



భువనగిరి, మేజర్‌న్యూస్ ః నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఎంఎల్‌సి ఉప ఎన్నికల సందర్భంగా కాంగ్రేస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి మరియు పీసీసీ డెలిగెట్ తంగళ్ళపల్లి రవి కుమార్ కలసి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించినారు.పోలింగ్ సరళిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## భువనగిరి పోలింగ్ కేంద్రంను సందర్శించిన మాజీ మంత్రి



భువనగిరి మేజర్‌న్యూస్ఃఎంఎల్‌సి ఉప ఎన్నికల పోలింగ్ సందర్భంగా భువనగిరిలోని పోలింగ్ కేంద్రంను బీఆర్ఎస్ మాజీ మంత్రి జగదీష్‌రెడ్డితో పాటు బీఆర్ఎస్ సినీయర్ నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా వీరితో పాటు జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్,బీఆర్ఎస్‌వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్, నాగులు, అంజనేయులు,ఆబోతుల కిరణ్ కుమార్,రచ్చ శ్రీనివాస్ పాల్గోన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక



కోదాడ, మేజర్‌న్యూస్ : నియోజకవర్గంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక ప్రశాంతంగా ముగియడంతో అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకున్నారు. ఆర్డీఓ సూర్యనారాయణ అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. తహశీల్దార్లు, ఉప తహశీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

## ఎస్సీ గురుకులలో ఇంటర్ దరఖాస్తులు

బీబీనగర్,మేజర్,న్యూస్ః ఎస్సీ గురుకుల సోసైటి పరిధిలోని నాన్ సివోఈ విద్యాలయాల్లో 2024-2025 విద్యా సంవత్సరానికి జూనియర్ ఇంటర్‌లో మిగిలి పోయిన సీట్ల భ ర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు గురుకుల రిజినల్ కోఆర్డినేటర్ రజిని,ప్రిన్సిపాల్ కల్పన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ నెల 24 నుండి 31 వరకు గురుకుల సోసైటీ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ఎంపిసీ, బైపిసీ, ఎంఈసీ,సిఈసీ, హెచ్‌ఈసీ,వొకేషనల్ కోర్సుల్లో సీట్లు ఉన్నాయని పెర్కొన్నారు. దరఖాస్తు రుసుము ఆన్‌లైన్‌లో100 రూపాయలు చెల్లించాలని వారు కోరారు.

## రమాబాయి అంబెద్కర్‌కి నివాళ్ళులు అర్పించిన నాగారం శంకర్




భువనగిరి మేజర్‌న్యూస్ఃతల్లి రమాబాయి అంబేద్కర్ వర్ధంతి సందర్బంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నాగారం శంకర్. ఈ సందర్బంగా మాటలాడుతు అంబేద్కర్ అలన పాలన చదువులో తోడ్పాటును అందించడం,విదేశాలలో చదువుకోవడానికి పోయినప్పుడు డబ్బులను సమకూర్చిన విషయంను ఈ సందర్బంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమములో దళిత సంఘాల నాయకులు బట్టు రామ చంద్రయ్య, సురపంగ శివలింగం,మేడి కోటేష్,భానోతు భాస్కర్ నాయక్,ఇటుకల దేవేందర్ మాదిగా తదితరులు పాల్గోన్నారు.

## వివిధ రంగాలకు చెందిన పలువురిన పద్మా అవార్డులకు సిఫారసు

భువనగిరి మేజర్‌న్యూస్ఃగణతంత్ర దినోత్సవం-2025ను పురస్కరించుకుని జిల్లాలోని వివిధ రంగాలకు చెందిన ప్రముఖుల పేర్లను పద్మా అవార్డులకు కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం వారు అర్హులైన వారి నుండి ధరఖాస్తులను స్వీకరిస్తున్నారు.అందుకు జిల్లాకు చెందిన రాష్ట్ర,జాతీయ స్ధాయిలో కళారంగం, సామాజిక సేవ,ప్రజా సేవ,విజ్ఞాన శాస్త్రం,ఇంజనీరింగ్, వ్యాపారం, పరిశ్రమలు,వైద్యశాస్త్రం,సాహిత్యం,క్రీడలు మరియు అయా రంగాలలో విశేష కృషి చేస్తున్న వారు అర్హులు అని ,తాము చేసిన కార్యక్రమములను 800 వందల పదాలకు మించ కుండ వెబ్‌సైట్‌లో నిర్ణీత ధరఖాస్తును నింపాలని ,సంబందిత ధృవ పత్రాలతో మూడు సెట్లను జిల్లా యువజన మరియు క్రీడల అధికారి కార్యలయం భువనగిరిలో ఇవ్వాలని జిల్లా యువజన క్రీడల అధికారి ధనంజనేయులు తెల్పారు. 01.06.2024లోపల పంపగలరని తెల్పారు.

## భువనగిరిలో పోలింగ్ శాతం 67.45 నమోద్

భువనగిరి మేజర్‌న్యూస్ఃనల్లగొండ,వరంగల్ మరియు ఖమ్మం ఉమ్మడి జిల్లా ఎంఎల్‌సి ఉప ఎన్నికల సందర్భంగా జరిగిన పోలింగ్ భువనగిరిలో పోలింగ్ శాతం 67.45గా నమోద్ అయినది. 4గంటల వరకు పురుషులు-13715,స్త్రీలు-9273 మొత్తం 22988 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## మోత్కూర్‌లో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

మోత్కూర్ మేజర్‌న్యూస్ఃఎంఎల్‌సి ఉప ఎన్నికలకు సంబందించి పోలింగ్ సోమవారం మోత్కూర్‌లో ప్రశాంతంగా ముగిసినది. ఈ సందర్బంగా స్దానిక జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఎన్నికలలో రెండు బూతులలో కలిపి 1496ఓట్లకుగాను 1192 ఓట్లు పోలైనట్టు ఎన్నికల అధికారి ఎంఆర్ఓ రాంప్రసాద్ తెల్పారు.

# పూజించడం అంటే పొగడడమే

### దేవుడు చెప్పిన జ్ఞానం ప్రకారం ఆచరించడమే ధర్మం

### దేవతారాధన వలన మళ్లీ కర్మలే

### హుజూర్‌నగర్ పట్టణంలో జకాత్ (దేవుడి సేవ)

హుజూర్‌నగర్, మేజర్ న్యూస్ : ఇందూ జ్ఞాన వేదిక, ప్రబోధ సేవా సమితి కోదాడ శాఖ ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ పట్టణంలో జకాత్ (దేవుడి సేవ) నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందూ జ్ఞాన వేదిక, ప్రబోధ సేవా సమితి కోదాడ శాఖ సభ్యులు మాట్లాడారు. శ్రీశ్రీశ్రీ భగవాన్ స్వామి ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు తెలిపిన జ్ఞాన బోధ ప్రకారం పూజించడం అంటే ఒకవిధంగా పొగడడమే (కాకపట్టడమే) అనేఅర్థం వస్తుందన్నారు. మనం ఎవరి నుంచైనా ధనాన్ని అప్పుగా తీసుకోవాలని అనుకుంటే ముందుగా వారి వద్దకు వెళ్లి, అప్పారావు గారు నమస్కారమండీ, బాగున్నారా అని కుశల ప్రశ్నలు వేసి, కుటుంబ సభ్యుల క్షేమ సమాచారం అడిగి, కబుర్లు చెప్పి, చిన్నగా నాకు ఫలానా అవసరం ఏర్పడింది, కొంత మొత్తాన్ని నాకు సర్దుబాటు చేస్తే మరలా కొంతకాలం తర్వాత తిరిగి చెల్లిస్తానని వినయంగా అడిగి అప్పు తెచ్చుకుంటాం. అదే విధంగా పూజ అంటే స్నానం చేసిన తర్వాత దేవతా చిత్రపటాలు లేదా విగ్రహాల ఎదుట కూర్చొని, వాటిని పూలతో అలంకరించి, అగరుబత్తీలతో దూపం వేసి, రెండు చేతులు జోడించి ఆయా దేవతలకు సంబంధించిన సంస్కృత శ్లోకాలు చదివిన తర్వాత మన మనస్సులో ఉన్న కోరికను వేడుకుంటాం. దేవతా చిత్రపటాలు లేదా విగ్రహాల ఎదుట సంస్కృత భాషలో ఉన్న శ్లోకాలు పఠించి పొగిడిన తర్వాత చివర్లో మనస్సులో ఉన్న కోరికను వ్యక్తం చేస్తాం. ఎవరినైనా పొగిడితే (కాకాపడితే), వారు మనకు అనుకూలంగా మారి, మన కోరికలను నెరవేరుస్తారని మన అభిప్రాయం. ఆరాధన అన్నా ఇదే అర్థం వర్తిస్తుంది. సృష్టిలో ధనానికి ఎక్కువ ప్రాధాన్యత ఉన్నది. ఆరాధన అనే అక్షరంలో ధన అంటే ప్రపంచ ధనం అని అర్థం, ఆరాధన అంటే ప్రపంచ ధనం కోసం అడుగుకోవడం (వేడుకోవడం) అనే అర్థం వస్తుంది. శ్రీకృష్ణ పరమాత్మ ద్వారా వెల్లడైన భగవద్గీతా జ్ఞానం ప్రకారం మనం తెలుసుకోవాల్సింది ఏమిటంటే దేవతలకు మనం ఎన్ని పూజలు చేసినా, ప్రార్థన చేసినా మన కోరికలు ఫలించవు. మనం పుట్టాలంటే సంచిత కర్మ నుంచి ఒక జన్మకు సరిపడు ప్రారబ్ద కర్మ కేటాయించబడుతుంది. ప్రారబ్ద కర్మ అంటే ఒక జీవుడు ఆ జన్మలో ఏ క్షణం ఏం చేయాలి, ఎంతటి కష్ట, సుఖాలు అనుభవించాలో ఆత్మ (దేవుడి) ద్వారా తీర్పు తీర్చుకోవడం. ప్రారబ్ద కర్మలో ఉన్న ప్రకారమే జీవుడి జన్మ గడుస్తుంది. ఆ జన్మలో ఎంత ప్రపంచ ధనం లభించాలో అంత వరకే లభిస్తుంది. దేవతా పూజలు, ప్రార్థనలు చేసినా ఫలించవు. దానికి సంబంధించిన ఫలితమైన అగామి కర్మ అంతా సంచిత కర్మలోకి చేరిన తర్వాత, రాబోయే జన్మల్లో ప్రారబ్ద కర్మగా మారినప్పుడు అమలులోకి వస్తుంది. కర్మ విధానం గురించి తెలుసుకోవాలంటే శ్రీశ్రీశ్రీ భగవాన్ స్వామి ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన కర్మ పత్రం గ్రంథం చదవగలరని విజ్ఞప్తి.

**దేవతలు వేరు, దేవుడు వేరు అన్న విషయం గ్రహించాలి**

ధర్మాలు తెలియకుండాపోయి, ధర్మాలన్నీ అధర్మాలుగా మారిన తరుణంలో దేవతలు వేరు, దేవుడు (సృష్టికర్త) వేరు అన్న విషయం మనం తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. దేవుడికి (సృష్టికర్తకి) నామ, రూప, క్రియలు లేవు. సృష్టి మొత్తం అణువణువునా వ్యాపించిన దేవుడిని ఇందువులు (హిందువులు) పరమాత్మ అంటే, క్రైస్తవులు పరిశుద్ధాత్మ (యెహోవా) అంటే, ఇస్లాం మతస్తులు అల్లాహ్ అంటారు. హిందువులు చదువుకు ఒక దేవత, ప్రపంచ ధనానికి ఒక దేవత, సంతానానికి ఒక దేవత, ఆరోగ్యానికి ఒక దేవత, గ్రామ దేవతలు ఇలా ముక్కోటి దేవతలను సృష్టించుకున్నారు. వెంకటేశ్వర స్వామి దేవుడు కాదు, వెంకటేశ్వర స్వామిని కూడా దేవత అని పిలువాల్సి ఉంటుంది. ప్రముఖ పుణ్య క్షేత్రంలో ఉన్న వెంకటేశ్వర స్వామి గతంలో వడ్డీకాసులవాడిగా ప్రసిద్ధి. తనకు ఎవరు మొక్కుకున్నా, ఎంత



మొక్కుకుంటే అంత పైకం వడ్డీతో సహా మొక్కు తీర్చే వరకు వదిలిపెట్టకపోవడంతో వడ్డీకాసులవాడిగా పేరు వచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడే అదే వెంకటేశ్వరస్వామి ఆలయం ఆవరణలో ఎన్నో అక్రమాలు జరుగుతున్నా పట్టించుకోకుండా ఉన్నాడంటే ఆ విగ్రహంలో గతంలో ఉన్నజీవుడు పోయి, ఆ విగ్రహంలోకి కొత్తగా జీవుడు వచ్చి చేరాడన్న విషయాన్ని శ్రీశ్రీశ్రీ భగవాన్ స్వామి ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వివరించారు. ఆ విగ్రహంలోకి కొత్తగా వచ్చి చేరిన జీవుడు గతంలో ఉన్న జీవుడి మాదిరిగా భక్తులను పీడించకుండా సౌమ్యుడిగా ఉన్న విషయాన్ని ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు పేర్కొన్నారు. దేవతలందరికీ సాధారణ మానవుల మాదిరిగానే చావు, పుట్టుకలు, ఆకలి దప్పికలు, కర్మ ఉంటాయి. దేవతలు సూక్ష్మ శరీరం కలిగి ఉంటారు అంటే మానవుల కంటికి కనిపించరు కానీ ఏదైనా దేవతా పూజలు జరిగే సమయంలో ఆ దేవత అక్కడ ఉన్నవారిలో నుండి ఎవరి శరీరంలోకి ప్రవేశించి మాట్లాడుతూ నాకు ఈ సంవత్సరం పండుగ మంచిగా చేయలేదేం, పంటలు బాగా పండినా తగినంత జంతు బలులు ఇవ్వలేదని ప్రశ్నించడం మనం చూసే ఉంటాం. దేవాలయాల్లో ఉండే ఇత్తడి, వెండి, ఇతర లోహాల విగ్రహాల్లో నుంచి సూక్ష్మ శరీరం ద్వారా ఎన్నిసార్లైనా బయటికి రావడం, ఎన్నిసార్లైనా మరలా ఆ విగ్రహంలోకి ప్రవేశించే సౌకర్యం దేవతలకు ఉంది. దేవతలు కూడా సాధారణ మానవుల మాదిరిగానే కర్మలను అనుభవిస్తున్నారు. ఎక్కడైనా శక్తి ఉన్న దేవతలు ఉంటే వారు స్థూలమైన వస్తువులను కదిలించగలగడంతో పాటు మానవుల కర్మచక్రంలోకి ప్రవేశించి జరగబోయే విషయాలు తెలుసుకోగలతారు తప్ప కర్మను మార్చే శక్తి లేదు. మానవుల శరీరాలను ఏశక్తి నడుపుతుందో అదే శక్తి దేవతల శరీరాలను నడుపుతుంది. సృష్టి మొత్తాన్ని ఒకే శక్తి (ఆత్మ) నడుపుతుంది తప్ప ఇతరత్రా ఎలాంటి శక్తి లేదని చెప్పవచ్చు. దేవతల గురించి తెలుసుకోవాలంటే శ్రీశ్రీశ్రీ భగవాన్ స్వామి ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన ప్రతిమ - విగ్రహ అనే గ్రంథాన్ని చదవగలరని విజ్ఞప్తి చేయుచున్నాము.

**మానవ దేహాన్ని నడిపే శక్తిని వదిలి, ఇతర ఆరాధనలు అధర్మం**

శ్రీకృష్ణ పరమాత్మ ద్వారా వెల్లడైన త్రైత సిద్ధాంత భగవద్గీతా జ్ఞానం ప్రకారం ఆచరించడమే ధర్మం. దేవుడు (ఆత్మ) మినహా దేవతలను ఆరాధించడం అధర్మం అవుతుంది. మానవ దేహాన్ని నాడీ కేంద్రాలు, గ్రంథీ కేంద్రాల ద్వారా కర్మానుసారం నడుపుతున్న శక్తి (ఆత్మ)ను వదిలిపెట్టి, ఇతర దేవతలను ఆరాధించడం అధర్మం అవుతుందని శ్రీశ్రీశ్రీ భగవాన్ స్వామి ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు స్పష్టం చేశారు. మరణం అంటే శరీర మార్పు మాత్రమే అన్నారు. కర్మ వలన శరీరం లోపల గుణచక్రంలో చిక్కుకున్న జీవుడు ఎన్ని జన్మలెత్తినా చివరకు ఆత్మ జ్ఞానం తెలుసుకొని భగవంతుడు (దేవుడు) చెప్పిన జ్ఞానం ప్రకారం ఆచరించి పరమాత్మలోకి ఐక్యం కావాల్సి ఉంటుందన్నారు.

**అనర్థాలను తీసుకొచ్చే దేవతా ఆరాధనలు**

ధర్మ సంస్థాపన జరిగిపోయిన తరుణంలో దేవుడి జ్ఞానం తెలుసుకోకుండా దేవతలను పూజిస్తూ, ఫలానా కోరిక నెరవేరిస్తే దేవతకు ఫలానా వస్తువు ఇస్తాననో, ఫలానా పూజ చేయిస్తాననో మొక్కుకునే భక్తులు భవిష్యత్‌లో ఎన్నో కష్టనష్టాలకు గురికాక తప్పదు. దేవాలయాల సందర్శనకు వాహనాల్లో వెళ్లివస్తున్న భక్తులు, అర్థరహితంగా పెళ్లి వేడుకలు జరుపుకునేవారు రోడ్డు ప్రమాదాలకు గురై దుర్మరణం పాలైన వార్తలను మనం చూస్తూనే ఉన్నాం. ఆయా ప్రమాదాలు దేవుడి పాలకులు (భూతాలు) విధించిన శిక్షలు అని శ్రీశ్రీశ్రీ భగవాన్ స్వామి ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వివరించారు. దేవుడిని వదిలిపెట్టి దేవతలను ఆరాధించే వారి పట్ల దేవుడి పాలకులు ఆగ్రహంగా ఉండి అవకాశం చూసి శిక్షలు విధిస్తారని పేర్కొన్నారు. దేవతా భక్తులు ఘోరంగా రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందిన విషయాలపై దృష్టిసారించాలని కోరారు.

**దేవుడు (ఆత్మ) పొగడ్తలకు లొంగడు**

దేవుడు (ఆత్మ) పొగడ్త (పూజ)లకు లొంగడు. త్రైత సిద్ధాంత భగవద్గీత, బైబిల్, ఖుర్ఆన్ గ్రంథాల్లో చెప్పిన జ్ఞానం ప్రకారం ఆచరించినప్పుడు పొంగిపోగలడు, లొంగిపోగలడని శ్రీశ్రీశ్రీ భగవాన్ స్వామి ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు స్పష్టం చేశారు.

**ఎదురాడని జ్ఞానాన్ని అందించిన ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు**



ధర్మాల గురించి తెలియక, అధర్మాలు పెరిగిపోయిన తరుణంలో సృష్టికర్త అంశతో వచ్చిన శ్రీశ్రీశ్రీ భగవాన్ స్వామి ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు త్రైత సిద్ధాంతం ఆధారంగా భగవద్గీత, బైబిల్, ఖుర్ఆన్ గ్రంథాలకు భాష్యం వ్రాయడంతో పాటు 100కు పైగా గ్రంథాల ద్వారా బ్రహ్మ విద్యా శాస్త్రాన్ని అందుబాటులోకి తెచ్చారు. ఎలాంటి ప్రశ్నకైనా సమాధానం చెప్పే విధంగా శాస్త్రబద్ధంగా ఎదురాడని జ్ఞానాన్ని అందించడం మన అదృష్టం. ఇప్పటికైనా ప్రతి ఒక్కరూ త్రైత సిద్ధాంత గ్రంథాలు చదివి దేవుడి (ఆత్మ) జ్ఞానం తెలుసుకొని ఇందూ దేశంగా మార్చాలని విజ్ఞప్తి చేశారు. ఇంటింటికి తిరిగి త్రైత సిద్ధాంత గ్రంథాలను పరిచయం చేశారు. ప్రచారంలో ఇందూ జ్ఞాన వేదిక, ప్రబోధ సేవా సమితి కోదాడ శాఖ అధ్యక్షుడు పోటు వెంకటేశ్వర్లు, ముత్తవరపు శైలజ, జాస్తి శివరామకృష్ణ, ఉల్లి అరుణ, వంగాల మహేష్, చల్లా నర్సింహారావు పాల్గొన్నారు.

సూర్య


# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్



మునుగోడు, మేజర్‌న్యూస్ : నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టబదుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ సోమవారం మండల కేంద్రంలోనీ స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో రెండు పోలింగ్ బూత్‌లలో ఏర్పాటు చేసినారు. మండల వ్యాప్తంగా 2432 మంది పట్టభద్రులు ఉండగా 1778 మంది పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించు కున్నారు. మండల కేంద్రంలో రెండు పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటు చేయాగా 581 పోలింగ్ బూత్‌లో 1152 పట్టభద్రులకు గాను 805 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోగా 582 పోలింగ్ బూత్ లో1280 పట్టభద్రులు ఉండగా 973 మంది పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.మండల వ్యాప్తంగా పురుష పట్టభద్రులు 1172 స్త్రీ పట్టభద్రులు 606 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల వ్యాప్తంగా మొత్తంగా 73.11 శాతం పోలింగ్ నమోదు అయిందను తహసీల్దార్ ఏం.నరేందర్ ప్రకటనలో తెలిపారు.

**చింతపల్లి :** ఖమ్మం వరంగల్ ఉమ్మడి నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎన్నికల్లో





చింతపల్లి మోడల్ స్కూల్‌లో నిర్వహించారు. రెండు పోలింగ్ స్టేషన్లో మొత్తం ఓట్లు 1465. మొదటి బూతు నెంబర్ 588లో 610 ఓటింగ్ జరిగింది. రెండో బూత్ నెంబర్ 589లో 559 ఓటింగ్ జరిగినట్లు తాసిల్దార్ పి.విజయకుమార్ తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగినట్లు చింతపల్లి ఎస్సై బీమనమోని యాదయ్య యాదవ్ తెలిపారు. బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పట్టబద్రులను ఓట్లు వేయాలని అభ్యర్థించారు.

**బీబీనగర్ :** ఖమ్మం,వరంగల్,నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రశాంతగా ముగిసింది.సోమవారం ఉయదం ఎనిమిది గంటల నుండి సాయంత్ర నాలుగు గంటల వరకు జరిగిన పోలింగ్‌లో 80.50 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.మండల వ్యాప్తంగా మొత్తం 1954 మంది ఓటర్లకు గాను అధికారులు మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.మొత్తం ఓటర్లలో 1954 మందికి 1574 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.తహసీల్దార్ శ్రీధర్ పర్యవేక్షణలో, ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు ఏలాంటి సంఘటనలు జరగకుండా



కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.సిఐ ప్రభాకర్ రెడ్డి పోలింగ్ కేంద్రాలను ఎప్పటికప్పుడు సందర్శించి పోలింగ్ ప్రశాంతగా ముగిసే విధంగా చర్యలు తీసుకున్నారు.

**డిండి :** సోమవారం జర్గిన న ల్లగోండ, ఖమ్మం, వరంగల్ పట్టబద్రుల ఎమ్ఎల్సి






ఎన్నికల్లో బాగంగా డిండి మండల కేంద్రంలో ప్రశాంతంగా జర్గియి. మండలంలో మోత్తం ఓటర్లు 1432 కాగ అందులో 973 మంది ఓటర్లు తమ ఓటు హక్కును 67. 82 శాతం చో॥న వినియోగించుకున్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో రెండు బూత్‌లలో ఓటింగ్ నిర్వహించారు. రూట్ నెంబర్ 19 పియస్ నెం- 594లో పోలింగ్ జర్గినట్లు మండల ఎన్నికల ఆదికారి తహసీల్దార్ తిరుపతయ్య తెలిపారు. ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోలేదని ఓటర్లు తమ ఓటు హక్కును ప్రశాంతగా వినియోగించుకున్నారని, పోలింగ్ బూత్‌ల వద్ద బందోబస్తు నిర్వహించామని యస్.ఐ .రాజు తెలిపారు. మండలంలోని ప్రముఖులు తమతమ ఓటు హక్కును వినియోగంచుకున్నారు.

**పెన్‌పహాడ్ :** సోమవారం జరిగిన పట్టభద్రుల ఉపఎన్నిక మండలంలో





ప్రశాంతంగా ముగిశాయి. మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ కేంద్రాలలో ఓటర్‌లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం ఓటర్‌లు 2034గాను 1501ఓట్లు పోలైనట్లు అధికారులు తెలిపారు. 446 పోలింగ్ కేంద్రంలో 441 మంది పురుషులు 200 మంది స్త్రీలు, 447 కేంద్రంలో 621 పురుషులు 239 స్త్రీలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 73.79శాతం పోలింగ్ జరిగినట్లు అధికారులు షేక్ జావీద్, షేక్ మీరా తెలిపారు. కాగా పోలింగ్ శైలిని సిఐ సురేందర్ రెడ్డి, ఎస్ఐ పెరిక రవీందర్, రెవెన్యూ అధికారులు సుందరి మట్టయ్య, దైద స్వప్న తదితరులు పర్యవేక్షించారు.

**నడిగూడెం :** నల్గొండ ఖమ్మం వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక మండలంలో ప్రశాంతంగా ముగిసినట్లు ఎన్నికల సెక్టోరియల్ అధికారి ఆంజనేయులు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో గల కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ బాలురు పాఠశాలలో ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ స్టేషన్ లలో పట్టభద్రులు అధిక సంఖ్యలో ఓటు హక్కును ఉపయెగించుకున్నారన్నారు మండల వ్యాప్తంగ 1313 పట్టభద్రుల ఓటర్లు ఉండగా 996 ఓట్లు పోల్ అయినట్లు తెలిపారు.పోలింగ్ బూత్ పోల్ 486లో 365 మంది పురుషులు, 148 స్తీ లు, 487 పోలింగ్ బూత్ లో 347 మంది పురుషులు, 136 మంది స్తీలు తమ ఓటు హక్కును వినియెగించుకున్నారని మెత్తంగా 75.85% పోలింగ్ కేంద్రం వద్ద ఎస్సై అజయ్ కుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ సరళని సర్కిల్ ఇన్సెఎక్టర్ రామకృష్ణారెడ్డి ఎంపీడీవో ఇమామ్, ఎంపీ ఓ దుర్గా ప్రసాద్, ఆర్ఐ గోపాలరావు లు పర్యవేకించారు.

# ఓటేసిన ప్రముఖులు





తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : నల్లగొండ,వరంగల్ ఖమ్మం ఉమ్మడి జిల్లాల ఎంఎల్‌సి ఉప ఎన్నిక సందర్భంగా కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న తన ఓటు హక్కును మండల కేంద్రంలో అతని భార్యతో కలసి వినిమోగించుకున్నారు.మల్లన్నది మండల పరిదిలోని మాధాపూర్ స్వగ్రామము.

**భువనగిరి :** నల్లగొండ, వరంగల్ మరియు ఖమ్మం ఉమ్మడి జిల్లాల ఎంఎల్‌సి ఎప



ఎన్నికల సందర్భంగా సోమవారం భువనగిరి పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు కరుణాకర్ కుటుంబ సమేతంగా భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.వీరితో పాటు ప్రముఖ న్యాయవాది కూడ వినియోగించుకున్నారు.



**బీబీనగర్ :** ఖమ్మం, వరంగల్, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సందర్భం గా స్త్రీశిశు సంక్షేమ స్థాయి సంఘం జిల్లా చైర్మన్,స్థానిక జెడ్పిటీసీ గోళి ప్రణీతాపింగల్ రెడ్డి దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో క్యూలైన్‌లో వేచి ఉండి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ ఓటు హక్కు స్వాతంత్రం హక్కు అని అర్హులైన వారందరూ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యానికి దోహదపడాలని అన్నారు.



**కోదాడ టౌన్ :** ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం అని కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయపూడి వెంకటనారాయణ అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలోని 428వ బూత్‌లో రాయపూడి వెంకట నారాయణ దంపతులు ఓటు హక్కు వినియోగించుకున్నారు.

**కోదాడ :** కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి అన్నెం పాపిరెడ్డి ఎమ్మెల్సీ ఓటు హక్కు వినియోగించుకున్నారు.





**కోదాడ రూరల్ :** కోదాడ పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్సీ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

# ఓటేసిన ప్రముఖులు





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఖమ్మం, నల్గొండ, వరంగల్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్ రెడ్డి, వేర్వేరుగా ఓటు వేశారు. పోలింగ్ కేంద్రాన్ని కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న సందర్శించి ఓటింగ్ సరళిని తెలుసుకున్నారు.

**హాలియా :** పట్టబద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సందర్భంగా హాలియా పట్టణంలోని







జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని బూత్ నెంబర్ 530లో ఓటు హక్కు వినియోగించుకున్న నాగార్జునసాగర్ మాజీ శాసన సభ్యులు నోముల భగత్ కాంగ్రెస్ జిల్లా యువజన అధ్యక్షులు రాజ రమేష్ యాదవ్. అనుముల ఎమ్మెల్సీ పోలింగ్ పిఎస్ నెంబర్ 530లో పురుషులు 593 స్త్రీలు 324 పిఎస్ నెంబర్ 531 పురుషులు 496 స్త్రీలు 210 ఓట్లు నమోదు అయ్యాయి. ఎస్సై సతీష్ రెడ్డి పోలీస్ సిబ్బందితో ఎలాంటి గొడవలు కాకుండా కట్టుదిట్టమైన భద్రతతో ప్రశాంతంగా పోలింగ్ జరిపించడం జరిగినది. ప్రజలు చాలా సంతోషంగా ఓట్లు వేసి వారి వారి ఇండ్లకు చేరడం జరిగింది.

**మునుగోడు :** ఖమ్మం వరంగల్ నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో పోలింగ్ నిర్వహించగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల తరుపున పెద్దల సభకు ఎమ్మెల్సీ అభ్యర్థిని ఎన్నుకోవడానికి పట్టభద్రులకు ఓటు హక్కు సువర్ణ అవకాశం లాంటిది అన్నారు.




**భూదాన్‌పోచంపల్లి :** ఉమ్మడి నల్గొండ, ఖమ్మం,వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ







ఎన్నికల సందర్భంగా సోమవారము భూదాన్‌పోచంపల్లి లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉద యం నుంచి పట్టభద్రులు ఓటు వేసేందుకు బారులు తీరారు. పోచంపల్లిలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్లో మండల వ్యాప్తంగా రెండు బూతులలో పోలింగ్ పోలింగ్ నిర్వహించగా మొత్తం 1966 ఓట్లకు గాను 1656 ఓట్లు పోలయ్యాయి. ఓటింగ్ శాతం 84.23గా నమోదయింది. మహిళలు సైతం చంటి పిల్లలతో వచ్చి తమ ఓటును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా పోలింగ్ సరళిని జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు చింతల వెంక టేశ్వర్ రెడ్డి, బిజెపి నాయకులు గూడూరు నారాయణరెడ్డి, ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ డిసిసి ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి, కళ్లెం రాఘవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు భారత లవ కుమార్ పరిశీలించారు.






**డిండి :** పట్టమద్రుల ఎమ్మేల్యేసి ఎన్నికల్లో బాగంగా సోమవారం దేవర కొండ ఎమ్మేల్యే నేనావత బాలు నాయక్ తన ఓటు హక్కును దేవర కొండలో నిని యెాగించుకున్నారు. ఈ సందర్బంగా ఆయన డిండి మండల కేంద్రంలో విలే కర్లతో మాట్లాడుతు, మండలంలో ఎలా ఓటింగ జర్తుతుందో పరిశీలించడానికి వచ్చినట్లు తెలిపారు ఆదే విదంగా తమ ఓటు హక్కును దేవరకొండలో వినియోగించుకున్నానని తెలిపారు. నల్లగోండ, ఖమ్మం, వరంగల్ పట్టబద్రుల ఎమ్ఎల్‌సి ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్న వారందరికి దన్యవాదాలు తెలిపారు. కాంగ్రేస్ పార్టి అభ్యర్ది తీన్‌మార్ మల్లన్న గెలుపు నల్లేరుపై నడక లాంటిదని అన్నారు. కాంగ్రేస్ పార్టి అభ్యర్ది కోసం పనిచేసిన పార్టి నాయకులను, కార్యకర్తలను అబినందించారు ముఖ్యంగా మిత్ర పక్షాలైన సిపిఐ, సిపిఎమ్ పార్టిల నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో మండల బాల్క్ కాంగ్రేస్ అధ్యక్షులు డి. వెంకటేశ్వర్ రావు, యాదగిరి రావు, బాస్కర్ రెడ్డి. నల్లవెల్లి దామోదర్ రెడ్డి, నాగర్జున్ రెడ్డి,దామోదర్ రావు, సిపిఐ నాయకులు టి. బుచ్చిరెడ్డి, వెంకటరమణ, శైలేష్, వెంకటేశ్వర్లు, నవీన్, తదితరులు పాల్గోన్నారు.



**డిండి :** నల్లగోండ, ఖమ్మం, వరంగల్ పట్టబద్రుల మ్ఎల్‌సి ఎన్నికల్లో బాజాపా




అబ్యర్దిదే గెలుపు అని, పట్ట బద్రులు అదిక సంఖ్యలో బాజాపా అభ్యర్దికే మోదటి ప్రాదాన్యతను ఇచ్చారని ఆ పార్టి రాష్ట్ర ఉపాద్యక్షులు, మండల పరదిలోని కందుకూర్ గ్రామ వాసి అయిన గంగిడి మనోహార్ రెడ్డి అన్నారు. ఆయన సోమవారం తమ ఓటు హక్కును డిండి మోడల్ స్కూల్‌లో తమ సతిమనితో కలిసి వినియోగించుకున్నారు. ఈ సందర్బంగా ఆయన స్తానికంగా విలేకర్లతో మాట్లాడుతు , పట్టబద్రులు అభ్యరిదతో పాటు పార్టిని కడా గుర్తించారని అందు వల్లా మా అభ్యర్ది తప్పకుండా గెలుస్తున్నరని అన్నారు. ఈ సందర్బంగా అభ్యర్ది గెలుపు కోసం పనిచేసిన పార్టి ప్రతి నాయకులునికి కార్యకర్తలకు దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ అసెంబ్లి కన్వినర్ ఎ.టి. కృష్ణ, ఎమ్‌పిటిసి రాదికాకృష్ణ,మండల పార్టి అధ్యక్షులు వానం నరేందర్ రెడ్డి, ఎలకుర్తి జైపాల్, వెంకటయ్య, రాఘువెందర్ , సైదా, తదితరులు పాల్గోన్నారు.



**నల్గొండ టౌన్ :** నల్లగొండలోని ఎన్జీ కళాశాలలో ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ బూత్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి.

పోలింగ్ స్టేషన్ నెంబర్ 543, ఆల్ఫా బాలికల జూనియర్ కళాశాల, నల్లగొండ నందు గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకున్న గౌరవ ఎమ్మెల్సీ అలుగుబెల్లి



నర్సిరెడ్డి, టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, ఉపాధ్యక్షురాలు బడుగు అరుణ, సీనియర్ నాయకులు విద్యాసాగర్ రెడ్డి జిల్లా నాయకులు.



**మునుగోడు :** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వా మ్యంలో సరియైన నాయకుడిని ఎన్నుకొనే అర్హత ఓటు ద్వారా మాత్రమే ప్రతి ఒక్కరికి ఉన్నది అన్నారు.

**మోత్కూర్ :** పట్టభద్రుల ఉప ఎన్నికల సందర్భంగా మండల కేంద్రంలోని పోలింగ్



కేంద్రంలో ప్రముఖ సినీ గేయ రచయిత అభినయ శ్రీనివాస్,ప్రముఖ వికీపీడీయా ప్రణయ్ రాజ్,తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకుడు మర్రి అనిల్ కుమార్,బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జంగా శ్రీను ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# ఈనెల 29వ తేదినుంచి అమీర్‌పేట్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సర్ణోత్సవ వేడుకలు ప్రారంభం-అధ్యక్షులు కె.జె. శివరాజ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃరంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని అమీర్‌పేట్ గ్రామంలోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ప్రారంభించి,సరిగ్గా 50 ఏళ్లు పూర్తి అయిన నేపథ్యంలో అమీర్‌పేట్ గ్రామంలో పాఠశాల స్వర్ణోత్సవ వేడుకలను మే,29,30వ (బుధవారం-గురువారం) తేదిల్లో అమీర్‌పేట్ గ్రామంలోని పాత పాఠశాల ఆవరణలో కనివిని ఏరుగని రీతిలో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని పాఠశాల స్వర్ణోత్సవ వేడుకల కమిటీ అధ్యక్షులు కె.జె.శివరాజ్,ప్రధాన కార్యదర్శి డి. వేంకటేశ్వర్‌రెడ్డి,కోశాధికారి ఎం. సుదర్శన్‌రెడ్డిలు ఓ ప్రకటనలో తెలిపారు. మే,29వ తేదిన ఉదయం 9.00 గంటలకు శ్రీ త్రిదండి చిన్నజీయ్యర్‌స్వామి కరకమలముచే స్వర్ణోత్సవ వేడుకల జ్యోతిప్రజ్వలన,దయం 9.30 గంటలకు అధ్యక్షత ఉపన్యాసం, ఉదయం 10.00 గంటలకు స్వామిజీ వారిచే ప్రత్యేకంగా సభికులందరికి ఆశీర్వచనం కార్యక్రమం ఉంటుందన్నారు. కార్యక్రమం అనంతరం క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు పూర్వ విద్యార్థులతో ప్రత్యేకంగా యక్షగానం (మాయా సుభద్ర విలాసం) నాటిక ప్రదర్శన కార్యక్రమంనుకూడ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మే,30వ తేదినాటి కార్యక్రమ విశిష్ట అతిథి,ప్రముఖ పారిశ్రామికవేత్త,సామాజీక వేత్త సి.బి.ఆర్. ప్రసాద్‌రావు పాల్గొని,తమ అమూల్యమైన సందేశాన్ని ఇవ్వడమేగాక, అమీర్‌పేట్ గ్రామానికి చెందిన విద్యార్థిని,విద్యార్థులు ఉన్నత విద్యకోసం ఏదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేందుకు తమ వంతు సహకారం అందించేందుకు ముందుకు వస్తున్నారని వారు చెప్పారు. మే,30వ తేది ఉదయం 9.00 గంటలకు పూర్వ ఉపాధ్యాయులకు సభా ప్రాంగణంలో ఘన స్వాగతం కార్యక్రమం,ఉదయం 10.00 గంటలకు అధ్యక్ష,ప్రధాన కార్యదర్శుల స్వాగతోపన్యాసం,ఉదయం 10.50 నిమిషాలకు విశిష్ట అతిథిచేత ప్రత్యేకంగా సావనీర్ ఆవిష్కరణ కార్యక్రమం,ఉదయం 11.00 గంటలకు ఇశిష్ట అతిథి సి.బి.ఆర్.ప్రసాద్‌రావుగారి ప్రత్యేక సందేశం కార్యక్రమం,మధ్యాహ్నం 12.00 గంటలకు పూర్వ ఉపాధ్యాయులకు ఘన సన్మాన కార్యక్రమం,మధ్యాహ్నం 2.00 గంటలకు పూర్వ విద్యార్థుల ఉపన్యాసాలు,సాయంత్రం 4.00 గంటలకు పూర్వ ఉపాధ్యాయుల ప్రత్యే సందేశాలు, రాత్రి 8.00 గంటలకు పూర్వ విద్యార్థులతో "శ్రీకృష్ణ రాయబారం"పౌరాణిక నాటక ప్రదర్శన కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు.నాటి గరీబు అమీర్‌పేట్ గ్రామం -నేడు అసలైన అమీరుపేట్ సామెత కల అక్షరాల నిజం అయింది అది అక్షరాల అమీర్‌పేట్ గ్రామం. ఆ గ్రామంలో సరిగ్గా 50 సంవత్సరాల క్రితం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ప్రారంభించారు. ఇంకేముంది, ఇక్కడి గ్రామస్థుల విద్యార్థిని,విద్యార్థుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది. అంతకుముందు ఈ గ్రామంలో ఉన్నత పాఠశాల లేనప్పుడు, ఈ గ్రామస్థులతోపాటు పరిసర గ్రామాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత చదువుకోసం ఎంతో దూరం కాలిబాటన నడిచివెళ్ళి ఉన్నత విద్యను అభ్యసించేవారు. కొందరైతే నానా అవస్థలుపడి కాలేజీ విద్యనుకూడ అభ్యసించి,గ్రామానికే ఆదర్శంగా నిలిచారు. ఆనాడు ఈ గ్రామంలో అధ్వాన్నపు మట్టి రోడ్లు, చిత్తడి నేల గుండా నిత్యం రాకపోకలు కొనసాగిస్తూ ఉన్నత విద్యను అభ్యసించేవారు. దీనికితోడు అమీర్‌పేట్ గ్రామం అంతా పెంకుటిళ్ళతో,ఆస్‌బెస్టాస్ రేకులతో దర్శనమిచ్చేది. ఏవరైనా తెలియని కొత్తవారు ఈ గ్రామానికివచ్చినప్పుడు.... ఊరు పేరుచూస్తే అమీర్‌పేట్.... ఊరికివచ్చి చూస్తే అంతా గరీబ్‌పేట్‌గా దర్శనమిచ్చేది. అది 1997వ సంవత్సరం జూన్ -జూలై మాసం. ఆ సమయంలో కొత్తగా గ్రామానికి వచ్చిన ఊరి అల్లుడికి ఇక్కడి ఊరి వాతావరణం చూసి ఎంతో ఆశ్చర్యానికి గురిఅయ్యారు. అరే.... ఊరిపేరు చూస్తే....అక్షరాల అమీర్‌పేట్.... గ్రామంలోని ఏ గల్లీలోకి వెళ్ళితే చాలా మేరకు పెంకు టిల్లులు,అస్‌బెస్టాస్ రేకుల ఇళ్లులు దర్శనం ఇవ్వడం,ఇక్కడి గ్రామ ప్రజలు అధికంగా పేదరికి,దారిద్ర్యంతో అలమటించేవారు. ఇక్కడి గ్రామ రూపురేఖలుచూసి ఎంతో విస్తుపోయాడు. అయితే అప్పట్లో అతని మనస్సుల్లో గరీబుగానున్న నాటి అమీర్‌పేట్, ఏనాటికైనా అసలు సిసలైన అమీర్‌పేట్ గ్రామంగా మారకపోతుందా! అనే భావన ఆయన మనస్సులో కలిగేది. అతను ప్రతిసారి ఈ గ్రామానికి వచ్చినప్పుడు ఈ ప్రశ్న ఆయనకు ఎంతో గుర్తుకు తెచ్చేది. భగవంతుడి దయవల్ల అమీర్‌పేట్ గ్రామం రియల్ ఏస్టేట్ బూమ్‌వల్ల గత రెండు దశాబ్దాల కాలంనుంచి అసలుసిసలైన అమీర్‌పేట్ గ్రామంగా మారింది. నాటి అమీర్‌పేట్ గ్రామం పేదరికానికి మారుపేరుగా నిలిచేది. అప్పట్లో విద్యార్థుల తల్లిదండ్రులు పేదవారైనప్పటికి, తమ పిల్లల భవిష్యత్తును గుర్తించుకుని, తమలాగే తమ పిల్లలు నిరక్షరాస్యులుగా మారకుండ ఉండేందుకుగాను ముందుచూపుతో,తమ పిల్లల చదువులో తమకు ఏన్ని ఇబ్బందులు కలిగినప్పటికి, వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు నడుంబిగించారు. విద్యార్థుల తల్లిదండ్రుల సహాయ సహకారాలు పుష్కలంగా లభించడంతో నాడు ఎంతో కష్టపడి ఇళ్లల్లోనే విద్యార్థిని,విద్యార్థులు లైట్లు లేకపోయినప్పటికి, రాత్రిపూట కేవలం కిరోసిన్ దీపాలను ఏర్పాటు చేసుకుని టీచర్లు ఇచ్చే హోం వర్క్‌ను పూర్తిచేసి,అవసరంవస్తే,గ్రామంలో ఏర్పాటు చేసిన చిన్నపాటి విద్యుత్ స్తంబాలకు అమర్చిన విద్యుత్ దీపాల కింద తమ ఉన్నత చదువులను పూర్తి చేశారు. అమీర్‌పేట్ గ్రామానికి చెందిన విద్యార్థిని,విద్యార్థులు నేడు "ఇంతింతై వటుడింతై " అనే చందంలా చదువుల్లో ఎంతో ఉన్నత స్థాయికి ఏదిగి, తమ సత్తాను చాటిచెప్పి, నేడు దేశ,విదేశాల్లోసైతం ఉన్నత స్థానాల్లో ఉద్యోగాలు,వ్యాపారాలు చేస్తూ, అమీర్‌పేట్ గ్రామం పేరు,ప్రతిష్టలను నిలబెట్టి తమ సత్తాను చాటిచెప్పారు. ఒకవేళ ఆనాడు ఈ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లేకపోతే, ప్రాథమిక స్థాయి విద్యనుంచి ఉన్నత స్థాయి విద్యకోసం ఎంతో దూరంవెళ్ళి చదువును అభ్యసించవల్సి ఉండేది. అయితే ఆనాటి గ్రామ పెద్దల,ప్రజాప్రతినిధుల సహాయ సహకారాలవల్ల అమీర్‌పేట్ గ్రామంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఏర్పాటు చేయడంవల్ల,ఇక్కడి విద్యార్థిని,విద్యార్థులు ఉన్నత విద్యకు నోచుకుని,విద్యను రాణించి,నేడు ఎంతో ఉన్నత స్థాయికి ఏదిగి అమీర్‌పేట్ గ్రామానికే మకుటంగా నిలిచారు. అమీర్‌పేట్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ప్రారంభించి,సరిగ్గా 50 ఏళ్ళు పూర్తి అవుతున్న నేపథ్యంలో మే,29,30వ తేదిలో రెండు రోజులపాటు సర్ణోత్సవ వేడుకల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమానికి పూర్వ విద్యార్థులందరు ఏ రాష్ట్రంలో ఉన్న,ఏ దేశంలో ఉన్నప్పటికి, కొంత సమయం తీసుకుని, ఆలనాటి బాల్య స్నేహితులను,తమకు విద్యను బోధించిన గురువులను స్మరించుకునేందుకు ఎంతో అవకాశం కల్పిస్తున్న సర్ణోత్సవ కమిటీ ఆహ్వానాన్ని మన్నించి,తప్పకుండా ఈ కార్యక్రమంలో భాగంపంచుకుని,కార్యక్రమాన్ని దిగ్విజయం చేస్తారనే గొప్ప ఆశతో స్వర్ణోత్సవ కమిటీ ప్రత్యేకంగా పూర్వ విద్యార్థులకు, పూర్వ గురువులందరికి ప్రత్యేకంగా ఆహ్వానిస్తుంది. కమిటీ ఆహ్వానాన్ని స్వీకరించి తప్పకుండా కార్యక్రమంలో తగిన భాగస్వామ్యులు కావాలని కమిటీ ప్రతినిధులు కోరుతున్నారు.

## ఘనంగా..విశ్వకర్మ లెజండరీ అవార్డులు ప్రదానం..



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : విశ్వకర్మ నాలెడ్జ్‌సెంటర్ ఛైర్మెన్, కవి విశ్వనాథుల పుష్పగిరి ఆధ్వర్యంలో సంస్థ 8వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ రంగాల్లో ప్రతిభావంతులైన విశ్వకర్మ సమాజానికి చెందిన 55మంది ప్రతిభావంతులను ఘనంగా సత్కరించి విశ్వకర్మ లెజెండరీ అవార్డులను ప్రదానం చేసారు. ఈ కార్యక్రమం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కాతేంద్రస్వామి,జాతీయ బీసీ కమిషన్ పూర్వ సభ్యులు తల్లోజు ఆచారి, కాళిదాసు, తెలంగాణ సాహిత్యఅకాడమీ కార్యదర్శి నామోజు బాలాచారి, వెంకటరమణ, బి.నీలిమాకృష్ణమూర్తి (అసిస్టెంట్ లేబర్ కమిషనర్),దిలీప్ చారి,జితేంద్రాచారి, దాసోజు లలిత కవయిత్రి, రంగబాబు, గణేష్, విద్యాసాగర్ పాల్గొన్నారు. యాదాద్రి దేవాలయ ప్రధాన స్థపతి పద్మశ్రీ వేలు ఆనందాచారి(విశ్వకర్మ లెజెండరీ అవార్డు), ఆధునిక రంగస్థల దిగ్గజం దెంచనాల శ్రీనివాస్(జీవన సాఫల్యపురస్కారం) లను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. విశ్వకర్మ వీరబ్రహ్మ ఖడ్గాల ప్రదర్శన మేలస్థంబ పురాణజ,విశ్వకర్మ రుంజ కథ ..సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## వ్యర్థ పదార్థాల నిర్వహణపై 14వ అంతర్జాతీయ సదస్సుకు గీతం ఆతిథ్యం

GITAM
DEEMED TO BE UNIVERSITY

హైదరాబాద్ మేజర్ న్యూస్ ప్రతినిధి: ఐపీఎల్ గ్లోబల్ ఫోరమ్ వారి14వ అంతర్జాతీయ సదస్సుకు గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ అతిథ్యం ఇవ్వబోతు న్నట్టు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. స్థిరమైన వ్యర్థ పదార్థాల నిర్వహణ, వృత్తాకార ఆర్థిక వ్యవస్థ' (సస్టైయినబుల్ వేస్ట్ మేనేజ్ మెంట్, అండ్ సర్క్యులర్ ఎకానమీ)పై ఈ ఏడాది నవంబర్ 28 నుంచి డిసెంబర్ 1 వరకు నాలుగు రోజుల అంతర్జాతీయ సదస్సును గీతమ్ లో నిర్వహించ నున్నట్టు తెలిపారు.

ఇంటర్నేషనల్ సొసైటీ ఆఫ్ వేస్ట్ మేనేజ్ మెంట్, ఎయిర్ అండ్ వాటర్ ఆధ్వర్యంలో, ఐక్యరాజ్య సమితి ప్రాంతీయాభివృద్ధి కేంద్రంతో (యుఎన్ ఆర్ సీడీ) సహా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పలు సంస్థల సహకారంతో ఈ ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ సదస్సును నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు.ఈ సదస్సు హైబ్రిడ్ విభాగంలో నిర్వహిస్తున్నామని, ప్రతినిధులు స్వయంగా హాజరు కావడాన్ని ప్రోత్సహిస్తున్నామని, అయితే అందుకు వీలుకాని వారు వర్చువల్ (ఆన్ లైన్ విధానంలో పాల్గొనవచ్చున్నారు..మాస్టర్స్-పీహెచ్ డీ విద్యార్థులు, పరిశోధకులు,పరిశ్రమల ప్రతినిధులు,ప్రభుత్వ సంస్థలు, మునిసిపాలిటీలు, మురుగు నీటి నిర్వహణ ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొనవచ్చని తెలిపారు.ఈ సదస్సులో పరిశోధనా పత్రాలను సమర్పించవచ్చన్నారు. ఆయా జర్నల్స్ మార్గదర్శకాలకు అనుగుణంగా సమర్పించిన పూర్తిస్థాయిలో సిద్ధంచేసిన పత్రాలను సాలిడ్ వేస్ట్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్, జర్నల్ ఆఫ్ ఎనర్జీ సెక్టార్ మేనేజ్మెంట్ వంటి నాటి ప్రత్యేక / సాధారణ సంచికలలో ప్రచురిస్తారని తెలియజేశారు. ఆయా పత్రాలను icon-swmce@gitam.edu or iconswm.ce@iswmaw.net -bas to send ఆసక్తి గలవారు తమ పేర్ల నమోదు, ఇతరత్రా వివరాల కోసం సదస్సు నిర్వాహకుడు డాక్టర్ వెల్లెల్.పీ. తోరాని ని 88867 85076 ద్వారా సంప్రదించాలన్నారు.గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ అతిథ్యం ఇస్తున్న 14వ అంతర్జాతీయ సదస్సులో వ్యర్థ పదార్థాల నిర్వహణ,వృత్తాకార ఆర్థిక వ్యవస్థలోని నిపుణులతో ముఖాముఖి చర్చించే అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని సూచించారు.

## ఐ.టి.సి గ్రూప్ యొక్క అగ్రి డివిజన్ నుండి 500 ఎం.టి బియ్యాన్ని సరఫరా చేయడానికి ఇంటిగ్రా ఎసెన్షియా లిమిటెడ్ బ్యాగ్స్ ఆర్డర్

Integra
Essentia Limited

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఇంటెగ్రా ఎసెన్షియా లిమిటెడ్ 500 ఎం.టి బియ్యాన్ని సరఫరా చేయడం కోసం ప్రతిష్ఠాత్మక ఐ.టి.సి గ్రూప్ యొక్క అగ్రి డివిజన్ నుండి తన మొట్టమొదటి ఆర్డర్‌ను అందుకున్నందుకు ఆనందంగా ఉంది. ఈ ప్రస్తుత ట్రయల్ ఆర్డర్ కంపెనీ సమ్మేళనంతో దీర్ఘకాలిక అనుబంధ సరఫరాదారుగా ఉండటానికి మార్గం చూపుతుంది. తదుపరి 15 రోజుల సమయానికి ఆర్డర్ సర్వీస్ చేయబడుతుంది.ఐ.టి.సి గ్రూప్ అనేది (ఫాస్ట్ మూవింగ్ కన్స్యూమర్ గూడ్స్), హోటల్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, పేపర్ బోర్డ్స్ %d% ప్యాకేజింగ్ మరియు అగ్రి-బిజినెస్‌లో వ్యాపార ప్రయోజనాలతో కూడిన సమ్మేళనం. ఇది అగ్రి-ఉత్పత్తుల విలువ గొలుసు అంతటా గణనీయమైన ఉనికిని కలిగి ఉన్న భారతదేశంలోని అతిపెద్ద సమీకృత అగ్రి బిజినెస్ ఎంటర్‌ప్రైజెస్‌లో ఒకటి. ఐ.టి.సి ఆగ్రో బిజినెస్ దేశంలోనే వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతిలో రెండవది. ఇది ప్రస్తుతం ఆహార ధాన్యాల ఎగుమతులు మరియు దేశీయ వాణిజ్యంపై దృష్టి సారిస్తుంది- గోధుమలు, గోధుమ పిండి, బియ్యం, పప్పులు, బార్లీ %d% మొక్కజొన్న, ఫీడ్ పదార్థాలు- సోయామీల్, ప్రాసెస్ ఫ్రూట్స్- ఫ్రూట్ పురీస్/ గాఢత, ఘనీభవించిన పండ్లు, ఆర్గానిక్ ఫ్రూట్ %d% మార్టిన్, కాఫీ ఉత్పత్తులు- రొయ్యలు మరియు రొయ్యలు.%×జూ% అనేది లైఫ్ ఎసెన్షియల్స్ అంటే ఆహారం (వ్యవసాయ ఉత్పత్తులు), దుస్తులు (వస్త్రాలు మరియు గార్మెంట్స్), మౌలిక సదుపాయాలు (నిర్మాణం మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించిన మెటీరియల్స్ మరియు సేవలు) మరియు శక్తి (మెటీరియల్స్, ప్రొడక్ట్స్ మరియు సర్వీసెస్ ఫర్ ది రెన్యూవబుల్ ఎనర్జీ (ప్రాజెక్ట్) వ్యాపారంలో నిమగ్నమై ఉంది. ) మరియు ఆధునిక జీవితాన్ని కొనసాగించడానికి అవసరమైన మరిన్ని ఉత్పత్తులు మరియు సేవలు.వారి అందుబాటులో ఉన్న వనరులను అన్వేషించడం మరియు ఉపయోగించడం ద్వారా సమాజం, దేశం మరియు ప్రపంచ అవసరాలకు సేవ చేయడానికి, తుది వినియోగదారులకు కనీస ఖర్చుతో అందించడానికి, కంపెనీ ఫుడ్ ఎసెన్షియల్స్‌లో గణనీయమైన పెట్టుబడులు పెడుతోంది మరియు ఆహార పరిశ్రమలో అగ్రగామిగా నిలవడంపై దృష్టి సారించింది. ఆహార నిత్యావసరాలు మరియు ఇతర వ్యాపారాలతో పాటు, కంపెనీ ప్రస్తుతం దేశం యొక్క అవస్థాపన అవసరాల కోసం బల్క్ మరియు స్పెషాలిటీ మెటీరియల్స్ మరియు సేవలను సరఫరా చేస్తోంది.ఇంటెగ్రా ఎసెన్షియా లిమిటెడ్ అనేది సమర్థవంతమైన ప్రాథమిక జీవన సామాగ్రి మరియు సేవలను రూపొందించడంలో మరియు అందించడంలో గణనీయమైన పాత్రను కలిగి ఉంది మరియు మరోవైపు ఆగ్రో, ఆరోగ్యం %d% పోషకాహారం, దుస్తులు, ఔత్సాహిక జీవన ప్రమాణాలు, సంపన్నమైన జీవనశైలిని మెరుగుపరచడం, శక్తి %d% మౌలిక సదుపాయాలు, బల్క్ మెటీరియల్స్ మరియు ఇతర జీవనశైలి సంబంధిత ఉత్పత్తులు.

సూర్య

28-05-2024 మంగళవారం

# స్పటిక లింగానికి హారతి ఇస్తున్న పూజారి



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతోపాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహోమం నిర్వహించారు. పాత గుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి ఎనిమిది గంటల పదిహేను నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన. సోమవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 62,67,807.

## సేవాదళ్ ఆద్వర్యంలో

# జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి వేడుకలు

**– పిట్టల బాలరాజు**



భువనగిరి మేజర్‌న్యూస్ః భారతదేశ మొదటి ప్రదాని జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి వేడుకలను సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు ఆద్వర్యంలో భువనగిరి పట్టణంలోని ప్రిన్సి చౌరస్తా వద్ద ఘనంగా నివాళ్ళులు అర్పించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథులుగా భువనగిరి మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,పీసీసీ జనరల్ సెక్రటరీ ప్రమోద్ కుమార్,పీసీసీ డెలిగెట్ తంగళ్లపల్లి రవికుమార్,భువనగిరి మాజీ మున్సిపాల్ చైర్మన్ బర్రె జహంగీర్ పాల్గోని మాటలాడుతు భారదేశం నకు బ్రిటీష్ వారి కబందహస్తల నుండి విడిపించి, జైలుకు పోయిన వారిలో నెహ్రూ కుడ ఉన్నారని,అ తరువాత జరిగిన ఎన్నికలలో భారత మొదటి ప్రదానిగా ఎన్నుకున్నారని తెల్పారు. ప్రదాని అయిన తరువాత దేశంనకు కావలసిన మౌళిక వసతులు అయిన,ప్రాజెక్టలు కట్టి సాగు, మంచి నీరు అందించిన వ్యక్తి నెహ్రూ అని అన్నారు. భారతదేశంలో పెద్ద పెద్ద ప్రాజెక్స్ కట్టినంది అంటే నెహ్రూ అని అందులో భాగంగా మన నాగా ర్జునసాగర్ డ్యాం కూడ వారే కట్టినారని తెల్పారు. దేశం కోసం అయిన సేవలను నేటికి మనం మరువలేము అని అందుకు వారి ఆశయాలను ముందు తరాల వారికి కూడ అందించవలసిన భాధ్యత మనపైన ఉన్నదని తెల్పారు. ఈ కార్యక్రమములో సేవాదళ్ జనరల్ సెక్రటరీ ఎండి వాజిద్,పట్టణ సేవాదళ్ అధ్యక్షులు డాకూరి ప్రకాశ్,సోమ రవీందర్‌రెడ్డి,మహిళ అధ్యక్షురాలు స్వాతి,బిసి సెల్ అధ్యక్షులు కాలియా నాగరాజు,మైనార్టి కో–అప్షన్ సభ్యులు ముత్తానీషా,స్వాలే ఉపేందర్,రాజశేఖర్,కైరంకొండ వెంకటేష్,జగన్,బెండ శ్రీకాంత్ తదితరులు పాల్గోన్నారు.

# నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

- మైనర్లు వాహనాలు నడిపితే వారితోపాటు తల్లిదండ్రులు కూడా శిక్షర్హులే
- ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదు
- మోటార్ సైకిల్ పై త్రిపుల్ రైడింగ్ చేస్తే శిక్ష అర్హులు
- కొండమల్లేపల్లి సీఐ ధనుంజయ



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : వాహనాలకు నంబర్ ప్లేట్లు లేకుండా నడిపితే కఠిన చర్యలు తప్పవని ప్రతి రోజూ స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తూ ట్రాపిక్ నిబంధనల విరుద్ధంగా వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసు కోబడతాయి. వాహనదారులు తమ వాహనాలకు నంబర్ ప్లేట్స్ లేకుండా వాహనాలపై ప్రయాణిస్తున్నారని అది చట్టరీత్యా నేరమని ఇకనైనా తమ వాహనాలకు నంబర్ ప్లేట్స్ ప్రభుత్వం నిర్దేశించిన విదంగా ఉండాలని లేని యెడల వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా తిరిగేవారి పై కఠినంగా వ్యవహరిస్తూ కేసులు నమోదు చేయబడుతాయి హెచ్చరించారు. ప్రతి వాహనదారుడు ట్రాపిక్ నిబంధనల ప్రకారం నెంబర్ ప్లేట్ వాహనాలకు బిగించుకోవాలని, కొంత మంది నంబర్ ప్లేట్ లేకుండా వాహనాల నడుపుతూ అనేక నేరాలకు పాల్పడుతున్నాడని అన్నారు. అలాగే ప్రతి వాహనానికి నంబర్ స్పష్టంగా కనిపించే విధంగా నంబర్ ప్లేట్ ఏర్పాటు చేసుకోవాలని లేని యెడల ఎంవీ ఆక్ట్ క్రింద కేసులు నమోదు చేయబడుతాయి అని హెచ్చరించారు. మైనర్లు వాహనాలు నడిపితే ఎంవీ ఆక్ట్ రూల్స్ ప్రకారం తల్లిదండ్రుల పైన కూడా కేసు నమోదు చేయబడుతుంది. ప్రజలందరికీ విజ్ఞప్తి రోడ్డు నియమ నిబంధనలు పాటించి, రోడ్డు ప్రమాదాలు జరగకుండా అందరూ సహకరించాలని కోరుకుంటున్నామని సీఐ ధనుంజయ తెలిపారు.

## కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ ఆమెరికా ఆధ్వర్యంలో

# జినుకుంట్ల వెంకటయ్య కుటుంబానికి 20వేల ఆర్థిక సహాయం



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం చాకలి శేరిపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు జినుకుంట్ల వెంకటయ్య ఇటీవల తాటి చెట్టు పై నుండి పడి మృతి చెందడం జరిగింది. పేద కుటుంబానికి చెందిన గీత కార్మికుడి సంబంధించిన వివరాలు కేజికే ఎస్.సుధాకర్ గౌడ్ ద్వారా తెలుసుకున్న కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ట్రస్టు సభ్యులు, వేంటనే వారి కుటుంబానికి రూ.20 వేల ఆర్థికసాయాన్ని మంజూరుచేసి, కెఏఎన్ఏ.స్థానిక వాలంటీర్లు నాతి గణేష్, కెజికె ఎస్.రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయపల్లి సుధాకర్ గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ బోల్లగొని మల్లమ్మ, జంగయ్య గౌడ్, చేతుల మీదుగా బాధితుని అమ్మ జినుకుంట్ల సత్తమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేశగోని సుధాకర్, మద్దెల శ్రీను, మామిడి ముత్యాలు, బోలగోని బిచ్చయ్య, వెంకన్న ఇతరులు పాల్గొని బాధిత కుటుంబానికి సంతాపం వ్యక్తం చేసి, ముందుకి వచ్చి సహాయం చేసినందుకు కానా సంస్థని సర్పంచ్ అభినందించారు.



# సాయి నామస్మరణతో మారు మ్రోగిపోయిన చింతపల్లి పరిసరాలు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : వరుసగా సెలవులు రావడం, విద్యార్థులకు సెలవులు, ఎమ్మెల్సీ ఎలక్షన్లు రావడంతో సాయిబాబా మందిరంలో భక్తులు పోటెత్తారు. వేలాది మంది భక్తులు బాబాకు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయి సన్నిధికి వచ్చిన భక్తులకు ఆశీర్వాదంతో పాటు, తీర్థప్రసాదాలు, అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ చింతపల్లి సాయిని సన్నిధిని దర్శించడం వలన మా పూర్వజన్మ సుకృతమైందని వారు సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా గోశాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదట దుని లో ఆవు పిడకలు వేస్తారు. వచ్చిన భక్తులకు సాయి ట్రస్టు సభ్యులు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు.